
# మీనాక్షీశాపం

## చెళ్లూరి సీతారాజేశ్వరరావు




ఆరోజు మీనాక్షికి భోజనం సహించలేదు.

మధ్యాన్నం కార్మికుల కార్యక్రమము వినాలనిపించ లేదు. హంస మార్కు వక్కపొడి నమలాలనిపించలేదు. చివరికి బుజ్జిగాడ్ని ముద్దాడాలనిపించ లేదు...ఏంచేయాలని పించ లేదు. కాని ఏదో చేసెయ్యాలని, మనస్సుని సరిపెట్టుకోవాలని మీనాక్షి కుంది.

మీనాక్షి మంచం మీద వంకరగా పడుకుని వుంది. పాము లాంటి ఆమె శరీరం బుస్సు మంటోంది. మనస్సు కాగిన మూనెలా వుంది. అమృతపాణీ అరటిపండు లాంటి ఆమె ముఖం ఆవకాయలా వుంది. శిరోజాలు చెదిరి నట్లున్నాయి. వేణీభరం పీచులా వేలాడు తోంది. కళ్లు కల్తీలేని కారంలా మండు తున్నాయి.

విసురుగా లేచికూర్చుంది. మంచం క్రింద ముద్దుగా ఆడుకుంటున్న బుజ్జిగాడ్ని కసిగా చూసింది. విలన్‌లా చూసింది. వాడి కేరింతాలు ఆమె మంటను తగ్గించలేకపోయాయి. 'జెష్టవెధవ' అనుకుంది.

మీనాక్షికి బుజ్జిగాడిలో రుక్మిణీ అమ్మాళ్ కనిపించింది.

అంతే ... ఎత్తుకోబోయేవాడ్ని దింపేసి చిన్న మొట్టికాయ వేసింది.

తక్షణం మీనాక్షి ఘోరమైన శాపం యిచ్చేస్తూ... "నేనే పతివ్రతనయితే సీతా, అనసూయా, సావిత్రి అంశలు నాలోవుంటే, ఆ రుక్మిణీ అమ్మాళ్ పట్టుచీర చిరిగి పోగాక" తన కసి బయట పెట్టింది సత్యభామ మార్కు ఫోజిస్తూ ...

ఆరోజు ముందరి భాగంలో ...

మీనాక్షీ నామంతో పిలవబడే ముప్ఫయ్యేళ్ల ముదిత ముచ్చటగా వంటగదిలో పాకయుద్ధం చేస్తూండగా, బయట కూరలవాడి కేక విన పడింది.

"కూరలవాడేమో చూడండీ" సన్నగా భర్తని పిల్చింది.

కాని పతి మహాశయుడు శ్రీమాన ఆంజనేయులు శ్వేతకాష్టం ఘోరంగా పీలుస్తూ, ఫ్యాక్టరీ గొట్టంలా పొగ ఫ్రీగా వదిలేస్తూ దినపత్రిక చదువుతున్నాడు. మీనాక్షి కేక వినిపించినా, వినపడనట్లు నటిస్తూ "మీనా! మన అప్పలస్వామి వెయ్యి రెండోట్ల మెజారిటీతో తన సమీప ప్రత్యర్థి శరగోపాన్ని చిత్తుచేసి పడేశాడు." అన్నాడు.

మీనాక్షి లేని సహనాన్ని తెచ్చుకుంటూ, ..."ఆ ఎలక్షన్లో మీరే నెగ్గినట్లుంది సంబడం చూస్తే... సిగ్గులేకపోతేసరి ... నేనేం చెప్పానండీ" గుమ్మందాకా వచ్చి దీర్ఘం తీసింది.

ఆంజనేయులు డైలీ చదువుతున్నప్పుడు, ఎలాంటి ఆటంకాన్ని సహించలేడు. వాళ్ల యం. డి. వచ్చినా మాట్లాడడానికి చాయిస్ యివ్వడు. అది ఆతడి రూల్.

"మీనా... కైలాసం డిపాజిట్ గల్లంతు" ఆంజనేయులు నిండా ఎలక్షన్ ఉత్సాహంతో వున్నాడు.

"మీకు పచ్చడి మెతుకులే గతి" విస విస లోపలికి వెళ్ళిపోయింది.

పచ్చడి మెతుకులు మొగుడికి పెట్టినా, తన మాటేమిటి ? సరైన కూర లేకపోతే తను తినలేదే ? ... ఒక్క క్షణం ఆలోచించి మీనాక్షి పళ్ళెం తీసుకుని పెరటి గుమ్మం ద్వారా వీధిలోకి వచ్చింది.

అప్పటికే కూరలబండి శివయ్య రుక్మిణీ అమ్మాళ్ యింటి దగ్గర వున్నాడు. రుక్మిణీ అమ్మాళ్ వాడితో నవ్వుతూ కబుర్లు చెబుతోంది. మీనాక్షి శివయ్యని లక్ష తిట్లు హడావిడిగా మనసులో తిట్టేసింది. ఈ చవట సందు చివర చిన్న కేక వేసి, ఆవిడగారి గుమ్మం దగ్గరకి పోయి ఆగుతాడు. ఆ దొరసాని వీడితో చిలకలా మాట్లాడుతుంది. మీనాక్షి మూల్గుతూ బండి దగ్గరకి వచ్చింది.

మీనాక్షి రుక్మిణీ అమ్మాళ్‌ను చూసి ముఖం చిట్లించుకుంది. బాక్సాఫీసు తార ఎక్‌స్ట్రాను చూసినట్లు తిరస్కారంగా చూసింది.

"ఏం శివయ్యా నీ బండి మా యింటి ముందాగదా ఏమిటి?" అంటూ రెండో వైపు నుంచి కూరలు పరీక్షిస్తోంది.

శివయ్య నొచ్చుకున్నాడు.

రుక్మిణీ అమ్మాళ్ మీనాక్షిని చూసింది. ఆమె తిరస్కారాన్ని గమనించింది. కాని ఆమె అంత చప్పున తేలిపోయే మనిషి కాదు "ఏ... మం...డీ వ...ది...నగారూ వంటయిందా ?" లేత ఎండలో తన ముఖాన్ని తిప్పుతూ పలకరించింది.

'ఎక్కడండీ' పొడిగా సమాధానం యిచ్చింది.

అరకిలో వంకాయలు తీసుకుని రుక్మిణీ అమ్మాళ్ డబ్బులు కోసం లోపలికి వెళ్ళింది.

"ఈమువ్వి కొనడానికి అరగంట బేరం" లైట్ మ్యూజిక్‌లో వదిలేసింది బాణం.

శివయ్య వ్యాపార ధర్మంగా నవ్వాడు.

ఇక్కడ రుక్మిణీ అమ్మాళ్‌గురించి కొంత చెప్పుకోవాలి. ఆవిడకి ముప్పయికి ఏడెనిమిదేళ్ళుంటాయి. అందంగా వుంటుందని ఆమె అభిప్రాయం. గెజిటెడ్ మొగుడూ, చిన్నచేపు, బ్యాంకు ఎకవుంటూ, కుక్కపిల్లా ఎక్కటూఖు ఆమె ఎసట్లు, అందేత ఆ పేటలోని మహిళా జీవాలన్నీ తన శాసనానికి లోబడి వుండాలి, తనకి విధేయత ప్రకటించాలని ఆమె కోరిక. ఇటువంటి.వాద్ని మీనాక్షి సహించ గలదా ?

జవాబు:- సహించలేదు.

మీనాక్షి. ఆమెకి ప్రత్యర్థిగా నిలిచింది.

మీనాక్షి కూరలతో తిరిగి వస్తుండగా రుక్మిణీ అమ్మాళ్ "ఒక్కసారి యిలా రండి వదినగారూ" సాదరంగా పిల్చి యింట్లోకివెళ్ళి ఒక ప్యాకెట్ తెచ్చి విప్పి. "ఈవాళ నా పుట్టినరోజండీ...నిన్నే మా వారు తెచ్చారు" అంది.

మీనాక్షి కళ్ళు చెదిరాయి. ఎర్రటి పట్టు చీర. తెల్లటి జరీ అంచు ముచ్చటగా వుంది. ముద్దుగావుంది. ఎంతో బాగుందని మనసులో అనుకుంది. కాని పైకనడం ఎలా ?

"రోజా ఎన్ని చీరలు కొనడం లేదండీ. ఏమిటో...నేను కట్టిన చీర మళ్ళీ కట్టను. కాని కొంతమంది జాకెట్లు ముక్క కొనుక్కున్నా వీధిన పడతారు. ఛీ. ఛీ...తింగర మనుష్యులు" ఈసడించి వదేసింది.

మీనాక్షికి నషాళం అంటింది. ఒక్కసారి పెరిక్స్ జాకెట్‌పీస్‌కొని ఆ వీధంతా ఎగ్జిబిట్ చేసింది.

"అవున్లెండి. వదినగారూ! కొంతమందికి కొన్ని కోరికలు తీరక చీరనార అంటూ సంబర పడతారు" రుక్మిణీ అమ్మాళ్‌కి పిల్లులేరన్నది దృష్టిలో పెట్టుకుంటూ.

కాని రుక్మిణీ అమ్మాళ్ తన ఓటమి నొప్పుకోలేదు. నవ్వుతూ"అంతే లెండి వదిన గారూ ! మా బాగా చెప్పారు. మూడు పాతిక లెక్కే ముచ్చటగా పెళ్ళానికి చీర కొనే మొగుడెవరండీ ఈ వీధిలో? చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవా అని..." దీర్ఘం తీస్తూ లోపలికి వెళ్ళిపోయింది.

మీనాక్షి కోపం వరదగోదావరిలా ఉప్పొంగింది. అన్ని భాషల్లోనూ రుక్మిణీ అమ్మాళ్‌ని తిడుతూ బరువుగా యింటికి చేరింది.

తర్వాత వంట ఎలా చేసిందో మీనాక్షికి తెలియదు. చేతికి వచ్చినట్లు వండిపారేసింది. ఆంజనేయులు 'కారం'పట్టలేక మంచి నీళ్ళు తాగి తాగి ఆఫీసుకు పరిగెత్తాడు. ఏవోరెండు మెతుకులు కొరికి రాజ్యం కోల్పోయిన మహారాజులా, కోటా పంచదార కార్డు పారేసుకున్న యన్‌జీవోలా విచారాన్ని ముఖమంతా పులుముకుని మంచం ఎక్కింది.

ఒక్కసారి మీనాక్షిలో ఉత్తేజం ప్రవేశించింది. చీకటిలో వున్న ఆమెకి చిన్న వెలుగు కిరణం కనిపించింది. ఇంతవరకూ పడిన బాధ చిలకలా ఎగిరిపోయింది. బుజ్జిగాడ్ని ముద్దులాడి వంటింట్లోకి పరుగెత్తింది.

భర్తకోసం మినపప్పు కలిపింది. కాసిని పకోడీలు వేసింది. స్ట్రాంగ్‌గా టీ తయారు చేసింది. తను రెండు నిమిషాల్లో టాయిలెట్ అయిపోయింది. పొరుగింటి పిల్లడిచేత అణా మల్లెపూలు తెప్పించుకుంది. ముసి ముసి నవ్వులు నవ్వుతూ వీధిగుమ్మంలో నిలబడింది.

సరిగ్గా అయిదుముప్పయిరెండు నిముషాలకి ఆంజనేయులు సైకిలు దిగాడు.


మీనాక్షి స్వయంగా మంచినీళ్ళిచ్చి "అయ్యో ... పాపిష్టిదాన్ని ... పొద్దుట అన్నమైనా సరిగ్గా పెట్టలేదు" అని నొచ్చుకుని టవల్, సోపు యిచ్చింది. శంకు లుంగి యిచ్చింది. ఆంజనేయులికి అనుమానం, ఆశ్చర్యం కలిగినై ... "తను పద్మవ్యూహం లోకి చొచ్చుకుని పోడంలేదుకదా !" ... తనే సమాధానం చెప్పుకున్నాడు ..."తను నిమిత్త మాత్రుడు."

మీనాక్షి దగ్గరుండి మొగుడికి మినపసున్ని, పకోడీలు వడ్డించింది. కొసరి కొసరి తినిపించింది, ఆంజనేయులు వద్దన్నా వినలేదు.

"మీ ఆకలి నాకు తెలియదా ? మా నాన్నగారింట్లో మొదటి మనవరాలి పెళ్ళిలో ఎన్ని బూర్లు తిన్నారు...ఇప్పటికి అంటుంది మా పిన్ని మీ అయన్ని మళ్ళీ తీసుకురావే ! బూర్లనోము నోచుకుంటాను"

ఆంజనేయులు స్ట్రాంగ్‌గా నవ్వాడు.

సిగరెట్ పీలుస్తుండగా మీనాక్షి చల్లగా



ందుకుంది. "దానికి పొగరెక్కువైపోయిం ండీ. దాని మొగుడొక్కడే ఈ లోకంలో ఫీసర్ అయినట్టు మాట్లాడుతోంది. మీరు మాత్రం ఏంతక్కువ ... రేపో ఎల్లుండో ీరుమాత్రం మానేజర్ అవరా ?..."

అవుతానని ఒప్పుకున్నాడు, ఆంజనేయులు.

మీనాక్షి సంతోషించి "మనం దానికి బుద్ధిచెప్పవలె. మూడు పాతికలెట్టి చీరకొనే స్తుగుళ్లున్నారని నిరూపిద్దాం" అంది.

"ఎలా ?" ఆంజనేయులకర్థం కాలేదు.

"ఇంత చిన్న విషయం తెలియదుటండీ... ందుకే మీకు ప్రమోషన్ రావడంలేదు." ీనాక్షి చెవిలో చెప్పేసింది రహస్యంగా.

ఆంజనేయులు ఆవదం తాగినట్లయి ోయాడు. ఎన్నో సందేహాలు సమస్యలు ఒత్తిడి కంగారు పెట్టేసినయి. "మరి ... సరి..."

"ఇంకేం చెప్పకండి. ఈనెల్లో బోనస్ స్తుంది కదా !" పరిష్కరించి పారేసింది.

"మినహాయిన్ని మాయ" కసిగా లోపల మాత్రం అనుకున్నాడు.

* * *

బోనస్ రాగానే ఎనిమిది పదులు పెళ్ళాని కిచ్చాడు. ఏకైకపిల్లద్ని విధిలేక దత్తుకిస్తున్న తండ్రిలా కృంగిపోయాడు. మనసులో కురుస్తున్న విషాదాన్ని దాచేసి "మీనా ! ఆ చీర నువ్వు తప్పనిసరిగా కొనాలి. ఆ చీరలో నీ అందం వర్ణించడం కాళిదాసు తరమా ?" మెచ్చుకున్నాడు తన గౌరవమైనా దక్కించు కుందామని.

భర్త ఔదార్యానికి ముగ్ధురాలయింది. సినిమాలో పతివ్రతలా భర్త కాళ్ల మీదపడి పోయింది. "జన్మ జన్మలకీ మీరే నా ప్రాణ నాథులు"

ఆ సాయంత్రం పంచాంగం తీసి ముహూర్తం గుణించింది. మర్నాడు సాయంత్రం ఆరుగంటల యిరవై ఏడు నిముషాలకి కొనాలి. మీనాక్షికి పంచాంగంపై వెర్రినమ్మకం.

మీనాక్షి పట్టుచీర కొంటుందన్న వార్త ఆమె అంతరంగికులకు తెల్సిపోయింది. ముందర వాళ్లు విలపించారు. ఈర్ష్యతో మూల్గారు. కాని తప్పదు. ఇద్దరూ వెంటనే పరిగెత్తుకొచ్చారు.

"అత్తయ్యా ! నువ్వా పట్టుచీర కొనాలి. ఆ రుక్మిణీ అమ్మాళ్ పొగరు తగ్గాలి. నీకు మాత్రం ఏం తక్కువ?" అంది సర్వలక్ష్మి.

ఆమెకి పాతికేళ్లుంటాయి. అందాన్నిపొందడం ఎలా? అన్న విషయం మీద మీనాక్షి దగ్గర ట్రయినింగ్ అవుతోంది.

సర్వలక్ష్మి అంత యిదిగా పొగడటం సర్ప కుమారి కిష్టం లేకపోయింది. ముందుగా ఆమె పొగడటం ముళ్ళ మీద నడచినట్లుంది. ఆమె పొగడ్తకి మీనాక్షి ఎక్కడ ఉబ్బిపోయి తనని నిర్లక్ష్యం చేస్తుందనో ఆ పిల్ల భయం.

"అక్కా! ఆపట్టు చీరలో నువ్వు బావా ఒక ఫొటోదిగి నా కియ్యి. కలకాలం పూజించు కుంటాను" తను సర్వలక్ష్మికంటె బాగా పొగిడానని సంతోషించింది. మనసులో మాత్రం అసహ్యపడింది. "ఛీ...ఈ సన్యాసినా పూజ చేయటం" నాలికమీది మాటలే కదాని తృప్తి పడింది అసలు సర్పకుమారి మీనాక్షి శిష్యరికం చేయడంలో ఓ స్వార్థముంది. ఆమె హృదయేశ్వరుడికి అన్ని వ్యసనాలు వున్నాయి. ఒక్క పెళ్ళాం మీద తప్ప, అన్నిటుమీద ప్రేమ వుంది. ఇంట్లోకి పైస యివ్వకపోయినా అన్ని మర్యాదలు జరగాలి. అందుచేత సర్ప కుమారి పిలైనంత అప్పులుచేసి సంసారం పోషిస్తున్నది. రుక్మిణీ అమ్మాళ్ కి మీనాక్షికి మధ్యనున్న పోరలేవో యిట్టే కనిపెట్టేసింది.

ఒక అధునాతనమైన హోటల్లోని ఒక టేబుల్ ముందు ఒక అమ్మాయి కూర్చొని ఉంది. అంతలోనే ఒక యువకుడు అక్కడికి వచ్చి ఎంతో మర్యాదగా 'కూర్చోవచ్చా' అని అడిగి కూర్చొని కాఫీ త్రాగాడు. బేరర్ తెచ్చిన బిల్లు చూస్తూ ఆ యువకుడు ఆశ్చర్య పోతూ ఉండగా ఆ అమ్మాయి కల్పించుకుని "మేమిద్దరం ఒకటేనాడు" అని చెప్పింది బేరర్ తో. ఆ యువకుడు వెళ్ళిపోయిన తర్వాత బేరర్ ఆ అమ్మాయి దగ్గరకి వచ్చి క్షమాపణ చెప్తూ 'మీరిద్దరూ కనీసం ఒక్కమాటైనా మాట్లాడుకోకపోవడం చూసి భార్యాభర్తలై ఉంటారనుకున్నాను'అన్నాడు.

ఇద్దరి కోరికలు తీరుస్తానని వాగ్దానం చేసింది.

మర్నాడు సాయంత్రం మీనాక్షి సర్వలక్ష్మి, సర్పకుమారి సమేతంగా బజారుకు బయలు దేరింది.

ఇటు సర్వలక్ష్మి; అటు సర్పకుమారి నడుస్తూ మీనాక్షిని పొగిడి పారేస్తున్నారు.

ప్లాస్టరాఫ్ పారిస్ బొమ్మలతో, రంగు రంగుల దీపాలతో వెలిగే దగాచంద్ కొట్టు మూసి వుంది.

మీనాక్షి నాడి సలపబడింది.

"అక్కా ! ఆ దగాచంద్ కుటుంబంతో సహా వాళ్ల దేశం పెళ్లికి వెళ్లారుట...పది రోజులదాకా కొట్టు తీయరట "సర్పకుమారి ప్రక్కషాపులో అడిగి వేగిరం 'టెలిగ్రాం'లా వచ్చేసింది.

మూడు లక్షలతో ముచ్చటగా తీసిన పిక్చర్ మూడురోజులు ఆడకుండా ఫ్లాపైన ప్రొడ్యూసర్లా డీలాపడి పోయింది మీనాక్షి. "ఎవర్నో పెట్టి వెళ్లమ్మగదా ... కొడుకు లున్నారుకదా !"

సర్వలక్ష్మికి ఛాన్సు వచ్చింది "నీకు తెలియదత్తయ్యా...దగాచంద్ కొడుకుల్లో అన్నీ సుగుణాలే ... వాళ్లకి పెత్తనమిస్తే దగా చంద్ దివాళాయే ... మన సర్పకుమారి మొగుడే యింకా జూనియర్." వెటకారంగా చూసింది సర్పకుమారి కోసం.

పదిమందిలో భర్తని అవమానిస్తే పతి వ్రతకు కోపంరాదూ ! "సరివింద సామెత మరచిపోకు ! నీ అందాన్ని భరించలేకే కదే నీ మొగుడు రాత్రి భోగం వీధిలో తిరుగు తున్నాడు."

తానింత కష్టములో వుండగా పిల్లిలా కొట్టుకోడం మీనాక్షికి నచ్చలేదు. ఇద్దర్నీ గదమాయించింది. "చాలిక."

అప్పటికి ట్రాఫిక్ పోలీసు, చిన్నపిల్ల వాళ్లముందుకు వచ్చారు. మీనాక్షి ఏమీలేదని సర్దడానికి అరగంట పట్టింది. అర్ధదూహ యితో అంతా నమ్మేసి, "ట్రాఫిక్ న్యూసెన్సు చెయ్యకూడదని" సెలవిచ్చి పోలీస్ కదిలాడు.

మీనాక్షికి తల కొట్టేసినట్లయింది. సర్వ లక్ష్మి, సర్పకుమారి భయం భయంగా నిలబడ్డారు. నోటికి పక్షవాతం వచ్చినట్ల యింది యిద్దరికీ.

మీనాక్షి యింటికి వచ్చేసింది.

* * *

సర్వలక్ష్మి గోల్కొండ ఎక్స్ప్రెస్ లా వచ్చేసింది. గ్లాసుడు మంచినీళ్లు అడిగి త్రాగింది. రవంత విశ్రాంతి పొంది "అత్తయ్యా ! శుభవార్త" అంది.

"ఏమిటి? రుక్మిణీ అమ్మాళ్ కేమయినా" మీనాక్షి ఆలోచనలంతకు మించిపోవు.

"కాదు. పట్టుచీరలు మహేంద్రా ఎంపో రియంకి రాత్రి వచ్చాయుట ... "

మీనాక్షి మనసు కుదుటపడింది.

"అయితేనేమ. ఈవాళే తెచ్చేద్దాం. ఆలస్యమైనకొద్దీ స్టాకు అయిపోవచ్చు"


దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-డి.గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్

మద్రాసు—17



దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము



వరిబీజము బుడ్డలకు, అచ్చటి నరములబలహీనతచే అంగము చిన్నదై అవసర కాలములో అసంతృప్తి. మూత్రవ్యాధి ఆపరేషన్ లేకుండా నమ్మకంగా చేయబడును. స్వయంగారండి

శ్రీ బాలాజీ వైద్యశాల,

డా: దేవర, టి. బి. రోడ్, పోన్: 551, తెనాలి.

బ్రాంచి: 9. డి, శివాజీస్ట్రీట్, మద్రాసు-17.



అశోక

ఆంగ్లేయబోధిని

(ENGLISH - TELUGU)

పిన్నలకు, పెద్దలకు ఉపయోగకరము అక్షరాభ్యాసము కానివారుకూడా మా ఆంగ్లేయ బోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును. బాల బాలికలకు చాల సహాయపడును. మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషు ఉచ్చారణ పలుకు రీతి తెలుగులో వ్రాయబడి యున్నది. దీనిలో ఇంగ్లీషుకు తెలుగులో గ్రామరు, వ్యాసములు, ఉత్తరములు వ్రాయుట సామెతలు, కథలు మున్నగు విషయములు చక్కగా సులభశైలిలో యున్నవి. సుమారు 600 పేజీలుగల పుస్తకం వెల: రు.10/-పోస్టేజీఅదనం

బాలసరస్వతీ బుక్ డిపో,

ఫోన్: 29868 మద్రాసు—1


## మీనాక్షి శాపం

"మరి మంచిరోజే యివాళ..."

"ఆ ... పంచమి రెండున్నరదాక మిగిలి వుంది."

మీనాక్షి రెండు క్షణాల్లో తయారయింది. అంతదాకా నిద్రపోతున్న బుజ్జిగాడు లేచాడు. తల్లి ఎక్కడికో ప్రయాణమైందని తలచాడు. వెంటనే భూపాలరాగం అందుకున్నాడు.

బిస్కట్లు, బొమ్మలు అన్నీ వృధా అయినాయి. తల్లి ఊరుకోబెట్టే కొద్దీ రెట్టింపు వేగంతో ఏడ్చి తన పౌరుషాన్ని నిలబెట్టుకుంటున్నాడు.

"వాడ్నికూడా తీసుకురా ... " నోరు జారింది సర్వలక్ష్మి.

మీనాక్షి ఉరిమి చూసింది. పిల్లాడ్ని ఎక్కడికయినా తీసుకెళ్లడం మీనాక్షికి చిరాకు. జనం తన వయస్సు ఎక్కువగా అంచనా వేస్తారని ఆమె భయం.

"కుమారి యింటిదగ్గరుందేమో చూడు" అంటూ సర్వలక్ష్మిని పంపింది. అడ్రసు సరిగ్గాలేని ఉత్తరంలా వెంటనే వచ్చింది "ఆవిడబజారులోకెళ్తున్నది అత్తయ్యా" అంటూ

మీనాక్షికి కంపరం ఎత్తిపోయింది. బుజ్జిగాడు తన రాగం మానలేదు ఏమయింది వెధవకి, జీడిలాపట్టుకున్నాడు. ఏదయ్యేమైనా పట్టుకోలేదుకదా!

"పోన్లే అత్తయ్యా ... సాయంత్రం పోదాం."

వాయిదా మీనాక్షికి సుతారం యిష్టంలేదు. కసిగా రెండు వడ్డించింది కొడుకుని ... అబ్బే వాడు ఆరంభశూరుడు కానని నిరూపిస్తూ, వెయ్యి బాజాల ధ్వనికి రాగం పెంచాడు.

అంతే! ఇరుగుపొరుగు మూగిపోయారు.

"ఏమయింది పిల్లాడికి? పడ్డాడా?"

"ఏ పురుగయినా కుట్టిందా?"

"గాలేమో చూడండి"

"వాతం కమ్మలేదు కదా!"

రకరకాలుగా వ్యాఖ్యానిస్తూ అమ్మలక్కలు వచ్చేశారు.

మీనాక్షి ఏం లేదంది, నిద్రలేచి ఏడుస్తున్నాడంది. వాడికది అలవాటే అంది. కాస్సేపు ఏడ్చి ఏడ్చి వాడే వూరుకుంటాడంది.

అమ్మలక్కలు నిరుత్సాహం చెందారు.

ఇంకా బుజ్జిగాడు సన్నగా కుంయ్ మంటున్నాడు.

పిల్లాడ్ని సర్వలక్ష్మికిచ్చి ఎదుటి వీధిలోని పోస్టాఫీసుకి బయలుదేరి రింగ్‌చేసి "హలో" అంది.

"హలో...ఎవరుకావాలి" మేనేజరు కంఠం వినిపించింది.

"నమస్కారం బాబయ్యగారూ ... వార్ని ఒక్కసారి పిలుస్తారా...పిల్లాడికి రొంపవాతం కమ్మినయి... డాక్టరు కోసం వెళ్లే వాళ్లే లేరు"

"అంజనేయులు మంచి వర్క్‌లో ఉన్నాడమ్మా...నేనే పిలుచుకు వస్తాలే... కుర్రసన్నాసి ఆతడేం చేస్తాడు?"

వెలగపండు అడ్డంపడింది. ఆత్రంగా "వద్దు బాబయ్యగారు. పెద్దవారు మీకు శ్రమ... ఎండలో నడిస్తే మీకు బి. పి ఎక్కువైపోతుంది. ఆయన్నే పంపండి"

మీనాక్షి వచ్చిన పది నిమిషాల్లో ఇంటి ముందు కారాగింది. ఆంజనేయులు ఆత్రంగానూ, ఛైల్డ్ స్పెషలిస్టు బాలరాజుగారివిగానూ దిగారు.

"మీనా! ఏడీబాబు" ఆంజనేయులు కంగారుగా గదిలోకి వచ్చాడు

బాలరాజు హాల్లో కూర్చున్నాడు. ఆతడు ప్రాక్టీసు పెట్టిన అర్ధసంవత్సరానికి యిదే తొలి కేసు. వణుకుని బంపంతంగా ఆపుకుంటూ..."వెంటనే బాబుని తీసుకురండి. కేసు కాంప్లికేటెడ్ అయిపోతే కష్టం... మాలాంటి స్పెషలిస్టువుంటే ఫరవాలేదనుకోండి. అవసరమైతే సర్జరీ చేసేస్తా" కర్చీఫ్‌లో ముఖం తుడుచుకుంటూ డబ్బా వాయించసాగాడు

"మీరన్నీ యిలాంటి పనులేనండి......" మీనాక్షి కళ్లెగరేస్తోంది.

"నోడ్మయ్ యిక. మా మేనేజరుగార్ని పిలిచి చెప్పావు కదటా...ఎలాగ బాపనరదిని రప్పించాడు..."

సర్వలక్ష్మి సన్నగా నవ్వుతుంటోంది.

ఆంజనేయులు మూడయిదులు బాలరాజు చేతిలో పెట్టి "క్షమించండి డాక్టరుగారూ! ఆడవాళ్లు తెలుగుమందు వేయించారు, బాబు నిద్ర పోతున్నా"డన్నాడు.

బాలరాజు కంగారు తగ్గింది."ఆల్‌రైట్. డోంట్ వర్రీ. ఐ ఎక్స్‌పెక్ట్ యువర్ కాల్"

(32వ పేజీ చూడండి)

## మీనాక్షి శాపం

(18వ పేజీ తరువాయి)

ఎగైన్" అంటూ ఫ్రీగా ఓ నవ్వు విసిరి కారెక్కాడు.

ఆంజనేయులు కత్తిపోగొట్టుకున్న జానపద సినిమా హీరోలా గంతులెయ్య సాగాడు.

మీనాక్షి వెంటనే స్ట్రాంగ్ కాఫీచేసి భర్తకిచ్చి "నన్ను క్షమించరూ" అంది గోముగా, ఓ రొమాంటిక్ ఫోజు విసిరి.

ఆంజనేయులు చిత్తయిపోయాడు.

మీనాక్షి అవకాశాన్ని జారవిడుచుకోలేదు. బుజ్జిగాడి బాధ్యత, ఇంటిభారం ఆంజనేయుల కప్పగించి సర్వలక్ష్మితో రిక్షా ఎక్కింది.

సందుచివర నర్సుకుమారి ఎదురయింది. ఆమె రెండు చేతుల్లోనూ సరకుల సంచులు వున్నాయి. "ఎక్కడికి"ఆత్రంగా అడిగేసింది.

"పిచ్చాసుపత్రికి... వస్తావ" సర్వలక్ష్మి వెటకారం విసిరింది.

"ముందు నీవు పోయిరా" అంటూ కదిలింది. మీనాక్షి ఆగమంటున్నా వినలేదు. ఆ పిల్లకి ఉక్రోషం ఆగలేదు. తనకి ఘోరమైన అన్యాయం జరిగినట్టు వాపోయింది. మీనాక్షికి సర్వలక్ష్మి తనపై చెప్పే చాడీలన్నీ ఊహించుకుంది.

"కూమారంటే నీకెందుకంత కోపం" అంది మీనాక్షి.

వడ్డీవ్యాపారి చిరునవ్వులా భయంకరంగా వుంది ఎండ. క్రయిమ్ పిక్చర్‌లో విలన్‌లా నవ్వుతోంది వేడిగాలి. స్వేదబిందువులు చిన్న ముత్యాల్లా వెల్గుతున్నాయి.

'ఢాం' అంది దీపావళి చప్పుడుతో రిక్షా టైరు.

"ఛీ..." అంటూ బండబూతు తిడుతూ దిగాడు.

అర్ధరూపాయి విసిరేసి రిక్షా దిగారు. ఇద్దరూ నడక ప్రారంభించారు. ఎక్కడా రిక్షా కన్పించడంలేదు. ఇంకా అరమైలు నడవాలాయె... అయిదు నిముషాల్లో కొరివికారంలా తయారయినయి యిద్దరి ముఖాలూ...

"ఆ నర్సుకుమారి శకునం చూశావా?" చిరాగ్గా అడిగింది సర్వలక్ష్మి...

భారంగా తలూపి! "ఒక గొప్ప పని కోసం మనం ఎంతయినా త్యాగం చెయ్యాలి లక్ష్మి, మనకున్న నేర్పు, ఓర్పు యిప్పుడే అక్కరకొస్తాయి. దమయంతి నలుడ్ని పెళ్లాడ్డానికి ఎంత కష్టపడింది? రుక్మిణీ కృష్ణుడ్ని పొందడానికెన్ని తిప్పలు పడింది" వగైరా ఉపమానాలు చెప్పి ఊరించింది.

"మహేంద్రా క్లాత్ ఎంపోరియం" అన్న బోర్డు చూడగానే యిద్దరి ప్రాణాలు కుదుటపడినై

సేల్సుమన్ యిద్దర్నీ సాదరంగా ఆహ్వానించాడు. కూల్ వాటర్ యిచ్చి సత్కరించి "ఏమిటి సెలవన్నట్టు" చూసాడు.

"... ... ఉన్నాయా?"

పట్టుచీరలు ప్రభల్లా కింద పడ్డాయి. రంగు రంగుల తోరణాల్లా కన్పించాయి. ఏది కొనాలో అర్థంకాలేదు.

సర్వలక్ష్మి రుక్మిణీ అమ్మాళ్ డిజైన్ చీర తీసింది. "ఎంత."

సేల్సుమన్ నవ్వి ఇంగ్లీషులో "నైంటీ సిక్స్ రుపీస్" అన్నాడు.

"ఆ దగాచంద్ డెబ్బయి అయిదుకే యిచ్చాడుగా."

"మేమూ యిచ్చామండీ. కాని డిమాండ్ ఎక్కువయి పోయింది, సప్లయి తగ్గిపోయింది. 'ధర' పెరిగింది" బియ్యే మూడుసార్లు తప్పిన సేల్సుమన్ ఎకనామిక్స్ ఎత్తాడు.

మీనాక్షిదగ్గర డెబ్బయెనిమిది వుంది. పోనీ తక్కువరకం చీర కొందామనుకుంది. మనస్సు ఒప్పుకోలేదు. భర్తనడిగితే లేదనవచ్చు. అన్నీ ఆటంకాలే ఎదురవ్వచ్చు. సర్వలక్ష్మితో యిప్పుడే వస్తానని చెప్పి బయటకు వచ్చింది.

వేలినున్న ఉంగరంతీసి "ధర్మకాటా"లో యిచ్చింది

"పచ్చీస్ రూపయాదేనా" అన్నాడు షరాబు.

అవసరం మరి!

తిరిగి వస్తుండగా సర్వలక్ష్మికి "మా ఫ్రెండుకు ఫోన్ చేశాను నౌకర్నిచ్చి సాదరంగా పంపింది. పిచ్చిమొద్దు నేనంటే దానికి ప్రాణం" అని చెప్పింది.

నేను నమ్మలేనా — అన్నట్లు చూసింది.

* * *

రాత్రి ఎనిమిదింటిదాకా మీనాక్షి ఇల్లు ఎక్జిబిషన్ అయింది. అందరూ చీర బాగుందంటూ మెచ్చుకున్నారు.

## డాక్టరు సలహాలు

### డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

వై. ఎస్. ఆర్. అహమదాబాద్.

**మా** అమ్మాయికి పుట్టగానే 'బి. సి. జి.' వాక్సిన్ వేయించాము. ఇచ్చిన కొన్ని రోజులకి చంకలో కుంకుడుకాయంత గడ్డ లేచింది. . .

● 'బి. సి. జి.' వాక్సినేషన్ 'టి. బి. రోగం రాకుండా కాపాడడానికి ఇస్తారు. ఆ వాక్సిన్ చర్మం క్రింద వేయవలసి ఉంటుంది. వేసిన తర్వాత ఆ చోట పుండు ఏర్పడి దాదాపు 6 వారాలపాటు ఉంటుంది.

అరుదుగా ఈ వాక్సిన్ నిర్ణీత స్థలంలో వేయబడనప్పుడు, చంకలోని ఆక్సిలరీ లింఫ్ గ్రంథులు వాయటం జరుగుతుంది. దీనివల్ల ప్రమాదమేమీ లేదు. తొందరగా పోవాలంటే దీనిలోకి ప్రతి దినం 1/3 గ్రాము స్ట్రెప్టోమైసిన్ ఇంజక్షను 4 రోజులు వరుసగా వేయించాలి.

డి. ఎల్. — విశాఖపట్నం.

మా బాబు కనుపాపలు ఒక చోట కేంద్రీకరించి చూపుటలేదు. మనుష్యులను గుర్తించి నవ్వుతాడు. వాడి వయస్సు 9 నెలలు. దీని వల్ల మున్ముందు ఏమయిన ప్రమాదము ఉందా? తీసుకొనవలసిన జాగ్రత్తలు సలహాలు తెల్ప ప్రార్థన.

ప్రసవ సమయంలో కొంత ఆలస్యం అయినప్పుడు లేక శిశువు గర్భములో ఉన్నప్పుడే రాగల కొన్ని మార్పులవల్ల, మెదడు కొంచెం చెడటం సహజం. ఇలా మెంటల్ 'డెఫిషియన్సీ' ఉన్నవారికి వయస్సు పెరిగేకొద్దీ కొంచెంగా పరిస్థితి మెరుగుపడుతుంది. గ్లూటావిట్ మాత్రలు రోజుకి ఒకటి, మల్టీ విటమిన్ డ్రాప్సు వాడటం మంచిది.

ఎం. ఎస్. — విజయవాడ.

కొన్ని రోజులుగా ఎడమ వైపు చాతి నెప్పిగా ఉండి, భోజనము చేసిన తర్వాత ఎక్కువ అవుతూ ఉంటే ఇ. సి. జి. తీశారు. 'కరొనరీ ఇన్సఫిషియెన్సీ' అని ట్రీట్‌మెంటు ఇచ్చారు. . . దీనివల్ల ప్రమాదమా.

కరొనరీ ఇన్సఫిషియన్సీ అంటే హృదయమునకు రక్త సరఫరా తగ్గటం. ఈ రోగం ఉన్నవారు ఆహారంలో ఎక్కువ క్రొవ్వు పదార్థాలు, ఉప్పు వాడకూడదు. తరచు వైద్య పరీక్ష చేయించుకోవటం, శారీరక, మానసిక విశ్రాంతి చాలా అవసరము.

జాగ్రత్తగా ఉన్నప్పుడు ఈ రోగం ఒకసారి వచ్చినా పెద్దగా ప్రమాదంలేదు. ఈ రోగాన్ని గురించి వివరంగా దినపత్రిక డాక్టర్ కబుర్లలో వచ్చే వారాలలో వ్రాస్తాము.

ఆంజనేయులు కూడ విధిలేక "మీనా! నీ సెలక్షను వేరే చెప్పాలా? వెరీ గుడ్" అంటూ అన్ని భాషల్లోను మెచ్చుకున్నాడు.

మీనాక్షి తన జీవితం ధన్యత చెందినట్లు భావించింది. నూ(రో జు లా డి న సినిమా ప్రొడ్యూసర్‌లా పులకరించి పోయింది. లంకె బిందెలు దొరికినంత సంతోషపడింది.

ఈ వార్తలన్నీ రుక్మిణీ అమ్మాళ్ కి తెలుస్తూనే వున్నాయి. కొత్తగా సారా(తాగిన వాడిలా గంతులెయ్య సాగింది. సర్సకుమారి అక్కడికిపోయి చిలవలు పలవలు పెట్టి చెప్పింది. మధ్యాహ్నం అవమానం ఆమెను దహించేస్తోంది.

"గుమాస్తా ఒక గుమాస్తా పెళ్ళాం మాతో పోటీకి రావడమా? దానికెన్ని గుండెలు? అప్పోసొప్పోచేసి ఓచీర కొనడం ఘనకార్యమా? రేపు దసాబంద్ రాగానే అయిదారు రకాలు తెయించి పడేస్తాను" (ప్రతిజ్ఞ చేసింది.

సర్సకుమారి అందుకుంది. "అలాగే చెయ్యండి. అప్పుడుగాని తిమ్మిరి అణగదు. పసుపుని ఎలక ఢీకొనడమా?"

"నలిపి పడేస్తాను. అప్పుడు రమ్మను పోటీకి." అనగానే మీనాక్షిని పొడిచే సూ(స్తో వుంది.సర్సకుమారి ఎగదోసేది. ఈ అవకాశాన్ని ఆమె పుష్కలంగా ఉపయోగించు కుంది. "నేను మీ వర్గంలో మనిషినే. కేవలం రహస్యాలు తెల్సుకుందుకు పైకలు పున్నాను" అంది. తనపై విశ్వాస ముంచాలంది.

"తప్పకుండా" అభయం యిచ్చింది.

సర్సకుమారికి తనకు కావలసిన అరకిలో బియ్యం, పుంజీ మిరపకాయలు, రెండు నిమ్మకాయలు పదుక్కుని వెళ్ళింది. రుక్మిణీ అమ్మాళ్ అంతగా యివ్వడానికిష్టంలేక పోయింది. ఎందుకంటె అవి తిరిగిరావు. కాని గూఢచారి ఖర్చులు.

సర్సకుమారి యింటికి పోయేసరికి కరివేపాకు, రెండు పచ్చిమిరపకాయలు కావలసిన అవసరం కనపడగా మీనాక్షి యింటికి వచ్చి, "చూశావా! అక్కా ... ఆ రుక్మిణీ అమ్మాళ్ ఎంత ఏడుస్తుందో" అంటూ (ప్రేమ వలకపోసింది.

"అలా అందా?" మీనాక్షి కళ్ళెర్ర(చేసింది.

"నేను వినలేకపోయానక్కా. మనిషికంత ఈర్ష్య పనికిరాదు. ఎలికలా వుంటుంది. తాటిపీచు లాంటి జుట్టు ఎంత మంచి చీర కడితేనేం అందమా చందమా? నువ్వేచీర కట్టినా ఆదిలక్ష్మిలా వుంటావు." అని అరగంట గా(త్రం పాడి అప్పు తీసుకుని సెలవు తీసుకుంది.

ఆ రా(త్రి మీనాక్షికి అన్నం సహించలేదు. మనస్సు ఆనందంతో ఉక్కిరి బిక్కిరయి పోతోంది. ఎల్లుండి సప్తమి లక్ష్మింవారం హాయిగా పట్టుచీర కట్టుకుని ముందర బీచ్‌కి, తర్వాత సినిమాకి...రుక్మిణీ అమ్మాళ్ కుళ్ళిచస్తుంది.

ఆమె చెప్పిన ప్లానుకు ఆంజనేయులు ఒప్పుకున్నాడు "రెడీ."

రెండు రోజులు సరిగ్గా ని(దపట్టలేదు. తను పట్టుచీర కట్టుకున్నట్లు, ఏవేవో లోకాల్లో విహరించినట్లు టెక్నికలర్ కలలు కంది. ఇంత మంచి చీర తయారుచేసిన టెక్స్‌టైల్ కంపెనీకి, అమ్మిన మహేం(ద్రా క్లాత్ ఎంపోరియం వాళ్ళకి హృదయపూర్వకమైన ధన్యవాదాలర్పించింది.

గురువారం నాడు ఓ గంట పర్మిషన్ తీసుకుని ముందుగానే ఆంజనేయులు యింటికి వచ్చాడు. కాని మీనాక్షి తయారైనట్లు అగుపడలేదు.

మీనాక్షి వసారాలో చాప, చెంబుతో సిద్ధంగా వుంది. బుజ్జిగాడు మట్టిలో ఆడుకుంటున్నాడు.

మం(త్రయిన నాలుగు రోజులకే బలవంతంగా దింపేసిన రాజకీయ నాయకుడిలా ఫోల్లుమన్నాడు ఆంజనేయులు.

"ఏం...చేస్తాం...చెప్పండి."

"మంచీ ... చెడ్డా ... అంటె అలాగే వుంటుంది మీనాక్షీ" ఆంజనేయులు పెళ్ళాం తప్పు వేలెత్తి చూపించాడు.

"మూ(డో జా లే క దా ... లేచి కాఫీ పెట్టండి." కర్తవ్యాన్నిగుర్తు చేసిందిమీనాక్షీ.

* * *

మీనాక్షి ద్వితీయ వ(స్త్ర ధారణ మహోత్సవం కొద్ది క్షణాల్లో (ప్రారంభించవలసి యుండగా అనుకోని అవాంతరం వచ్చిపడింది.

రెండు కాటా బస్తాల బరువు, నల్లగా రూపాంతరం చెందిన తెల్ల నైను పంచి, ఎడం చేతిలో కలకత్తా గోనిసంచి, కుడిచేతిలో కంచు మరచెంబు సమేతంగా పాపమ్మ రిక్షా దిగింది.

మీనాక్షి గుండె గుబేల్‌మంది. కారణ

---

ఎస్. ఎస్. — కాకినాడ.

నాకు ఆరు నెలల నుంచి కుడి చెయ్యి వాచింది. వేళ్ళు కూడా కొంచెం వాచాయి. చంకలో బిళ్ళ కట్టటంగాని, నొప్పిగాని లేదు. దద్దుర్లు వచ్చి వాటంతటవే తగ్గుతాయి. మందులు వాడాను కాని ఫలితంలేదు.

* ఒక చెయ్యి మా(త్రమే వాయటం, సెల్యులైటిస్, ఫైలేరియా, లింప్ (గంథులు (చంకలలోవి) సరిగా పనిచేయకపోవటం వల్ల జరుగుతుంది.

ఎక్కువగా ఫైలేరియా రోగంవల్ల ఇలా రావచ్చును. గనుక ఇదివరకు వారాలలో చెప్పిన వైద్యం చేయించుకోవాలి.

అలాకాని పక్షంలో నిపుణులయిన సర్జన్ల సలహా పొందటం మంచిది.

ఎల్. వి. యల్.. హైదరాబాద్—38.

నా వయస్సు 25 సం. లు. పెండ్లి అయి 3 సం. లు. నేను 2 సం. లుగా కాళ్ళనొప్పులతో బాధపడుచున్నాను. ఇప్పటికి 2 సార్లు ఎబార్షను అయినది. మొదట పాదాలు విపరీతమయిన నొప్పితో (ప్రారంభము కాగా మందులు వాడలేదు. కూర్చొని లేవటానికి కూడా కష్టంగా ఉండేది. అబార్షను అయిన తరువాత ఎన్ని మందులు వాడినా కూడా వైట్ డిస్చార్జి అయేది. ఆపరేషన్ తరువాత మందులు వాడితే మామూలు అయింది కాని నడవటం కష్టంగా ఉంది. చాలామంది డాక్టర్‌లను చూస్తే (ప్రయోజనం లేక పోయింది. వాటంతటవే తగ్గతాయి అంటున్నారు. భయంగా ఉంది.

* వరుసగా అబార్షన్లు అవటం పరిశోధించవలసిన విషయం. గర్భాశయపు నిర్మాణం సరిగా లేకపోవటం, హార్మోనుల ఉత్పత్తి తగ్గటం, కొన్ని రోగాలు (ముఖ్యంగా సుఖరోగాలు) మున్నగు వాటి వల్ల తరచూ అబార్షన్లు జరుగటానికి అవకాశం వున్నది.

నెత్తురులో, వి. డి. ఆర్. ఎల్. పరీక్ష, లేడీ డాక్టర్లవద్ద పరీక్ష చేయించుకోవటం అవసరం. కాళ్ళ నెప్పులు కూడా పై కారణాల వల్ల రావచ్చును.

వి. కె. ఆర్., మల్లవోలు.

నాకు కొంచం పని చేసినా, ఎక్కువసేపు కూర్చొనినా విపరీతంగా నడుం నొప్పి వస్తుంది. పడుకుంటే తాత్కాలికంగా తగ్గి తిరిగి వస్తుంది. దీని నివారణోపాయం తెల్పండి.

* మీరు చేసేది ఉపాధ్యాయురాలి వృత్తి కాబట్టి ఎక్కువ సేపు కూర్చోవడం, నిలుచొనడం వల్ల ఈ నడుం నెప్పి వస్తూ వుంటుంది.

ఇది పెద్దగా రోగలక్షణం కాదు. వి(శాంతి, మంచి ఆహారం, మలబద్ధకం రాకుండా చూసుకోవటం, ఎక్కువగా ఆకుకూరలు, పళ్ళు, పాలు తీసుకోవటం, మొదలగునవి చేయటం వల్ల చాలా మటుకు ఈ నెప్పి తగ్గి పోతుంది.

ఎక్కువగా వచ్చినప్పుడు '(టయాక్టిన్' మా(త్రలు రోజుకి 1 చొప్పున 3 రోజులు మా(త్రం వాడితే మంచిది.

అవిడ కళ్ళు, నోరు, చేతులు ప్రత్యేకమైన మహోత్యం కలవి. ఆంజనేయులకి స్వయాన పింతల్లి. ఆర్నెల్లకో సారయినా బంధు మిత్ర పరామర్శ చేయందే ఆవిడ నిద్ర పోలేదు. ఎక్కిన గుమ్మంలో తనకు లభించే వసరులని బట్టి ఆవిడ వుండేరోజులుపొడిగింపబడతాయి.

“రండత్తయ్యా”

పాపమ్మ తన సామాను లోపలిగదిలో భద్ర పరచుకుని హాల్లోకి వచ్చి, మీనాక్షిని పరికిం వగా చూసి “మళ్ళీ నీళ్ళోసుకున్నావుటే” భళ్ళున నవ్వి పెళ్ళున మంచంపై వాలింది.

“నేను రోజా పోసుకుంటాలెండత్తయ్యా” పాపమ్మ రావడం ఏ మాత్రం ఇష్టంలేదన్నట్లు చూపులు విసిరి లోపలికి వెళ్ళింది.

కాని పాపమ్మ కలాంటివి లెక్కలేదు. దూషణ భూషణలు ఒకలాగే తీసుకుంటుంది ‘అమ్మాయ్! మీనా కాస్త సింది కలియ పెట్టమ్మా. వెధవ ప్రయాణంలో వళ్ళు కదిలి పోయింది. ముందర కాస్త కాఫీనీళ్ళు పడేయ్” మీనాక్షి మరచి పోయిన అతిథి ధర్మాన్ని గుర్తు తెచ్చింది.

మీనాక్షి తనపట్టుచీర, ముఖ్యమైన విలువైన సామాను బీరువాలో పెట్టి తాళం వేసింది. హాల్లో వున్న అలారం టైంపీసు కూడా దాచేసింది పాపమ్మ తన కలవాటయినట్లు చూసి “అంజిగాడేడే, అమ్మాయ్” అడిగింది.

“ఆఫీసులో వుంటారు...అయినా అర్జంటుగా కల్సుకుని వెళ్ళిపోతారా. పక్కింటి పిల్లాడ్నిచ్చి పంపుతాను” మనసులో రగులుతున్నది బయట పెట్టింది.

అనవసరంగా నోరు జారానే అనుకుని అంతలోనే సద్దుకుంది. “అంత పని నాకేం వుందే...రానీ! ఏలాగూ పదిరోజులుండేదాన్నే”

మీనాక్షికి టెంపరేచర్ తగిలింది.

అంజనేయులు రాగానే పిన్నినిచూసి మహ ఆనందపడ్డాడు. ‘పిన్నీ’ అంటూ కౌగలించుకున్నంతపని చేశాడు. అతడి ఆనందం వేరు. అతని కెన్నాళ్లనుంచో కందాబచ్చలి తినాలని వుంది. మీనాక్షి అలాంటి కూరలు ఎప్పుడూ వండదు ఆమెకితెలికగా ఐపోయేవంటలే కావాలి.

“ఎంత చిక్కిపోయావురా పిచ్చి తండ్రీ” పాపమ్మ ప్రేమ వర్షించింది. నువ్వు నవనవలాడేదాకా వెళ్ళనే వెళ్ళను అనుకుంది లోపల.

రాత్రి పడుకోబోయేముందు ఆంజనేయులు “ఏం మీనా! పట్టుచీర కట్టుకోలేదేం?” అనడిగాడు.

# మీనాక్షి శాపం

“వచ్చిందిగా మీ పిన్ని” వ్యంగ్యం విసిరింది.

“వస్తే”

“అన్ని మీకు కొత్తే. ఆ పాపిష్టి కళ్ళు పడితే ఏమైనా వుందా?”

“పూర్ సెంటిమెంట్స్”

“మీకలాగే వుంటుంది. క్రితంసారి చుక్కల చీర కట్టుకున్నాను. మీ పిన్నిగారు దీవించారు పదిలంఖనాలు చేశాను.”

ఆంజనేయులేం మాట్లాడలేదు.


పాపమ్మ వచ్చి నాలుగురోజులైంది. పిండి వంటలూ గట్రా వండి పారేస్తోంది మీనాక్షి ఎన్ని మాటిపోటీ మాటలన్నా నవ్వేసి ‘అనవే పిల్లా’ అని ఉత్సాహపరచేది. మొండివాడు రాజు కంటే బలవంతుడు కదా! మీనాక్షేం చేస్తుంది? పోనీ తిని కూర్చుంటుందా... అంటే అదీ లేదు. అన్నిళ్ళూ ప్రదక్షిణంచేసి వస్తుంది. వాళ్ళు పరాకుగా వుంటే చిన్న వస్తువులేవయినా వుంటే పంచెలోనేదేసి తెచ్చేసి గోనె సంచిలో దాస్తుంది. సర్వలక్ష్మి ఇంట్లో నుంచి నీళ్ళు త్రాగి ఆమె లోపలికి వెళ్ళగానే గ్లాసు తెచ్చేయబోయింది. సర్వలక్ష్మి గుర్తు చేసింది.

“మరచిపోయానే పిల్లా! వయసు వచ్చి పడుతోంది” ఆ తప్పంతా వయసుకి అంటగట్టి వచ్చేసింది.

మరో ఘోరమైన పని కూడ చేసింది. మీనాక్షి తక్కిన వాటిని క్షమించగలిగినా... దాన్ని క్షమించలేకపోయింది.

పాపమ్మ రుక్మిణీ అమ్మాకౌ గడపకూడ ఎక్కింది. ఆవిడ పెట్టిన అరటిపళ్ళు, మామిడిపళ్ళు తిని మీనాక్షిమీద లెక్కలేనన్ని చాడీలుచెప్పి వచ్చింది.

మీనాక్షి వాళ్ళ వంశం మంచిదికాదంది. ఎరక్క గోతిలో పడ్డామంది. ఇదంతా మా




ఆంజనేయులు దురదృష్టమంది. మీమీద అది కత్తిగట్టడం బుద్ధిలేని పనంది. మీ మంచితనానికి కాలమానాలు లేవంది.

రుక్మిణీ అమ్మాకౌ సంతోషించింది.

ఇవన్నీ మీనాక్షికి తెల్సాయి. ఆటంబాంబులా ప్రేలింది. “నా యింట్లో పడి తింటూ నన్నే వీధిని ఎక్కిస్తావా? అసలు ఎవరు పిల్చారాని వచ్చావ్? నీకూ మాకూ చుట్టరికం ఎక్కడా? అదెట్టిన అరటి పళ్లతో లేనిపోనివి వాగుతావా? నీ దొంగ బుద్ధి పోనిచ్చుకున్నావుకాదు?”

పాపమ్మ అన్నీ ఒప్పుకుంది. “పెద్ద ముండనే...”

మీనాక్షి పాపమ్మ సామాను వీధిలో పెట్టింది. “ఏడింటికి రైలు వుంది. దాంట్లో పో... మళ్లీ గుమ్మం ఎక్కక?”

“ఒరేయ్... అంజీ... చీకట్లో ఎక్కడికి పోనా” దీర్ఘాలు తీసింది.

అంజనేయులు మాట్లాడలేదు.

“ఆయన చెప్పేదేంలేదు... నడిక ... మళ్లీ రైలందదు.”

“దబ్బుల్లేనే పిల్లా” ఆఖరి ఆయుధం ప్రయోగించింది.

కాని మీనాక్షి మెత్తబడలేదు. “ఆ కులకల్లా గోనెసంచి విప్పితే కనకవర్షం కురుస్తుంది. పోనీ నన్ను తియ్యమంటావా?”

పాపమ్మ రాంబాణంలా కదిలింది ‘దీన్ని సాగదీస్తేసంచీ విప్పేలాగేవుంది, అనుకుంటూ, చిన్నగా మూల్గి “వస్తానురా అబ్బీ...పిల్లాడు జాగ్రత్త... ఈ సారి వచ్చేటప్పుడు వాడికో వెండిగిన్నె తెస్తాను. వస్తానే అమ్మాయ్.’

ఏమీ జరగనట్లు అతి సామాన్యంగాఅందరి దగ్గరా సెలవు తీసుకుని వెళ్లి పోయింది పాపమ్మ. ఇలాంటివి ఎన్ని చూసిందో!

“వదిలింది పీడ” మీనాక్షి సంతోషించింది.

అంత అమర్యాద పూర్వకంగా పిన్ని వెళ్లిపోడం ఆంజనేయులికేమాత్రం యిష్టంలేకపోయింది. కాని అతడు దాన్ని తేలిపోనీలేదు. మరోగాలి వాన అతడు భరించే దశలో లేడు.

మర్నాడు సాయంత్రం ఆంజనేయులు హడావిడిగా లోపలికి వచ్చాడు. మీనాక్షి టాయిలెట్ అవుతోంది. ఎర్రటి పట్టుచీర మంచం మీద రక్తం ముద్దలా పడి వుంది.

“ఓ పెందరాళే వచ్చారే... ముఖం కడుక్కోండి...టిఫిన్ తెస్తాను... గుళ్ళోకి వెళ్లివద్దాం” మీనాక్షి జడల్లుకుంటూ అంది.

ఆంజనేయులు నీర్సంగా కూర్చున్నాడు. "మీనా...ప్రొద్దున్నుంచి తిరిగినా పైసా అప్పు దొరకలేదు. రాత్రే యం.డి గారమ్మాయి పెళ్లి"

మీనాక్షి వెనక్కి తిరిగింది.

"ఏం పట్టు కెళ్లకపోతే ఎలా? బాగుండదు"

ఒక్క క్షణం ఆగి "ఈ పట్టు చీర యింకా ప్రారంభోత్సవం చెయ్యలేదు కనుక దీన్ని చదివిస్తాను. రేపు ఫస్టుకి చీర కొనే బాధ్యతనాది" పారం గణ గణా అప్పగించేశాడు.

మీనాక్షి మ్రాన్పడి పోయింది.

ఇదే సమయమని చీర పాక్ చేసి ఆంజనేయులు కంగారుగా బయటకి వెళ్లిపోయాడు.

నర్సుకుమారి తొందర తొందరగా వచ్చి "అక్కా...శుభవార్త...ఆ రుక్మిణీ అమ్మాయి పట్టుచీరని వాళ్ల కుక్క చింపేసింది" అని చెప్పింది.

మీనాక్షిలో సంతోష రేఖలు వెలసాయి. ●




లింటాస్-IODEX 3 140 TL